ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

సంపుటి: 2 | సంచిక: 119 | పేజీలు: 4 | వెల: రూ.3/- | గురువారం 8 ఆగస్ట్ 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్



### ట్రంప్ హత్యకు
## భారీ కుట్ర

**పాక్ జాతీయుడిని అరెస్ట్ చేసిన అమెరికా**

వాషింగ్టన్, ఆగస్ట్ 7 (ప్రభాత ఉదయం): ఇరాన్‌తో లింకులు ఉన్న పాకిస్థానీ జాతీయుడిని .. అమెరికా అరెస్టు చేసింది. అమెరికా రాజకీయవేత్తలను హత్య చేసేందుకు ఆ పాక్ వ్యక్తి ప్లాన్ వేసినట్లు న్యూయార్క్ ఫెడరల్ కోర్టు పేర్కొన్నది. రిపబ్లికన్ అధ్యక్ష అభ్యర్థి డోనాల్డ్ ట్రంప్‌ను హత్య చేసేందుకు అతను ప్లాన్ వేసినట్లు అనుమానిస్తున్నారు. పాక్‌కు చెందిన అసిఫ్ రాజా మెర్చంట్‌ను అదుపులోకి తీసుకున్నారు. అతనిపై అభియోగాలు నమోదు అయినట్లు అమెరికా అటార్నీ జనరల్ మెర్రిక్ గార్లాండ్ తెలిపారు. జనరల్ ఖాసిమ్ సోలేమాని ..మిగతా 2లో



### వినేశ్ ఫొగట్‌పై
## అనర్హత

**నువ్వెప్పుడూ ఛాంపియన్‌వే**

**ఓదారుస్తూ ప్రధాని మోడీ ప్రకటన**

**పిటి ఉషతో కారణాలపై ఆరా**

న్యూఢిల్లీ, ఆగస్ట్ 7 (ప్రభాత ఉదయం): పారిస్ ఒలింపిక్స్ రెజ్లింగ్ ఫైనల్‌కు చేరిన వినేశ్ ఫొగాట్ పతకం సాధిస్తుందని ఆశతో ఎదురుచూస్తున్న భారత అభిమానులకు షాక్ తగిలింది. 50 కేజీల విభాగంలో ఇవాళ రాత్రి ఫైనల్‌లో వినేశ్ తలపడాల్సి ఉంది. ఈ క్రమంలో ఆమె బరువును చూసిన నిర్వాహకులు 100 గ్రాములు అదనంగా ఉన్నట్లు గుర్తించారు. దీంతో వినేశ్‌పై అనర్హత వేటు వేస్తూ ఒలింపిక్ కమిటీ, రెజ్లింగ్ కమిటీ నిర్ణయం తీసు కున్నాయి. ఫైనల్ పోరులో పసిడి ..మిగతా 2లో

### తెలంగాణలో కొత్తగా
# ఇంజెక్టబుల్స్ యూనిట్
### భారీగా ఉద్యోగాలు..



హైదరాబాద్, ఆగస్ట్ 7 (ప్రభాత ఉదయం): తెలంగాణలో పెట్టుబడులకు పేరొందిన కంపెనీలు ఆసక్తి ప్రదర్శిస్తున్నాయి. పెట్టుబడుల సమీకరణ లక్ష్యంగా అమెరికాలో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి బృందం వివిధ కంపెనీల ప్రతినిధులు, ప్రపంచంలో పేరొందిన పారిశ్రామికవేత్తలతో సంప్రదింపులు జరుపుతోంది. ప్రపంచంలో పేరొందిన వివింట్ ఫార్మా కంపెనీ హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీలో అత్యాధునిక ఇంజెక్టబుల్స్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. రూ.400 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ఈ కంపెనీ ముందుకు వచ్చింది. దీంతో దాదాపు 1000 మందికి ఉద్యోగాలు లభిస్తాయి. ఇప్పటికే లైఫ్ సైన్సెస్ కు గ్లోబల్ హబ్ గా ఎదుగుతున్న తెలంగాణలో ఈ కంపెనీ పెట్టుబడులకు సిద్ధపడటం అందరినీ ఆకర్షిస్తోంది. అమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్బాబు ఈ కంపెనీ ప్రతినిధులతో చర్చలు జరిపారు. అనంతరం పెట్టుబడులకు సంబంధించి కీలక ప్రకటన చేశారు. ఇప్పటికే జీనోమ్ వ్యాలీలో వివింట్ కంపెనీ రీసేర్చ్ అండ్ డెవెలప్మెంట్ కేంద్రం ఉంది. సుమారు రూ. 70 కోట్లతో నెలకొల్పిన ఈ సదుపాయాలతో పాటు అంతర్జాతీయ మార్కెట్ లో విస్తరించేందుకు కంపెనీ ప్రణాళికలు రూపొందించింది. అందులో భాగంగా వివింట్ కంపెనీ హైదరాబాద్లోనే తన మొదటి తయారీ కర్మాగారాన్ని స్థాపించనుంది. పరిశోధన, ..మిగతా 2లో



### నోబెల్ విజేత యూనస్ ఆధ్వర్యంలో
## కొత్త ప్రభుత్వం

**నేడే ప్రమాణ స్వీకారం**

**బంగ్లాదేశ్‌లో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటుకు మార్గం సుగమం**

ఢాకా, ఆగస్ట్ 7 (ప్రభాత ఉదయం): బంగ్లాదేశ్‌లో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటుకు మార్గం సుగమం అయింది. గురువారం కొత్త ప్రభుత్వం ఏర్పాటు కాబోతుందని ఆర్మీ చీఫ్ జనరల్ వాకర్–ఉజ్–జమాన్ బుధవారం తెలిపారు. నోబెల్ విజేత ముహమ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం గురువారం ప్రమాణస్వీకారం చేయనుందని ఆర్మీ చీఫ్ జమాన్ పేర్కొన్నారు. ఆర్మీ చీఫ్ జమాన్ మీడియా మాట్లాడుతూ.. తాత్కాలిక ప్రభుత్వం గురువాకం రాత్రి 8 గంటలకు ప్రమాణ స్వీకారం చేసే అవకాశం ఉందని తెలిపారు. సలహా మండలిలో 15 మంది సభ్యులు ఉండవచ్చని చెప్పారు. బంగ్లాదేశ్ అధ్యక్షుడు మహ్మద్ షహబుద్దీన్ మంగళవారం.. మాజీ ప్రధాని షేక్ హసీనాను తొలగించిన తర్వాత మధ్యంతర ప్రభుత్వానికి సారథ్యం వహించాలని యూనస్ (84)ను ఎంపిక చేశారు.

**యూనస్ బ్యాగ్రౌండ్ ఇదే..**

యూనస్ 2012 నుంచి 2018 వరకు స్కాట్లాండ్‌లోని గ్లాస్గో కాలెడోనియన్ విశ్వవిద్యాలయానికి వైస్‌ఛాన్సలర్‌గా ఉన్నారు. అలాగే చిట్టగాంగ్ విశ్వవిద్యాలయంలో ఆర్థికశాస్త్ర ప్రొఫెసర్‌గా సేవలందించారు. అంతేకాకుండా బంగ్లాదేశ్‌లోని పేదల అభ్యున్నతి కోసం కృషిచేశారు. చిట్టగాంగ్‌లో 1940లో జన్మించిన ఆయన ఓ సామాజిక కార్యకర్త, బ్యాంకర్, ఆర్థిక వేత్త. మైక్రోఫైనాన్స్ బ్యాంక్ ద్వారా లక్షల మంది ప్రజలను పేదరికం నుంచి బయటపడేసిన ఘనత సాధించారు. ఈ నేపథ్యంలోనే ఆయనకు 2006లో నోబెల్ శాంతి బహుమతి అందుకున్నారు.

ఇదిలా ఉంటే కోటా ఉద్యమం కారణంగా జరిగిన అల్లర్లలో 440 మంది నిరసనకారులు ప్రాణాలు కోల్పోయారు. పరిస్థితులు చేదాటడంతో ప్రధాని పదవికి షేక్ హసీనా రాజీనామా చేసి భారత్‌కు వచ్చేశారు. అనంతరం ఢాకాలోని ప్రధాని అధికారిక నివాసాన్ని ఆందోళనకారులు ధ్వంసం చేశారు.

## కొత్త సిటీ లక్ష్యంగా సిఎం రేవంత్ ప్రచారం

**స్కిల్ వర్సిటీ ఏర్పాటు చేసిన ప్రాంతంలోనే నిర్మాణం**

**అమెరికా పర్యటనలో దీనిపైనా సిఎం ప్రస్తావన**



హైదరాబాద్, ఆగస్ట్ 7 (ప్రభాత ఉదయం): తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో మరో కొత్త నగరాన్ని నిర్మిస్తానని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి దాన్నే చూపించి పెట్టుబడులు పెట్టాలని పారిశ్రామిక వేత్తలను ఆహ్వాని స్తున్నారు. ఫ్యూచర్ సిటీలో పెట్టుబడులు, వివిద పారిశ్రామికవేత్తల అవసరాలు, వారి సూచనలు, ప్రభుత్వ ఆలోచనలతో సరికొత్త పారిశ్రామిక విధానం తీసుకొస్తామని రేవంత్ రెడ్డి అంటున్నారు. ఫ్యూచర్ సిటీని హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్‌కు దీటుగా అభివృద్ధి చేస్తామని చెబుతున్నారు. అత్యాధునిక హంగులతో కాలుష్యానికి, ట్రాఫిక్ సమస్యల్లేకుండా ఈ సిటీ ..మిగతా 2లో



**పాదయాత్రలో ప్రజల**
## గుండె చప్పుడు విన్నా

**మీ ఆశీర్వాదంతోనే డిప్యూటీ సీఎంను అయ్యా**

- ఆదిలాబాద్‌ను గుండెల్లో పెట్టి చూసుకుంటా
- త్వరలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభిస్తాం
- ఆర్థిక ఇబ్బందులున్నా హామీలు అమలు చేస్తున్నం
- ప్రతి రూపాయినీ జాగ్రత్తగా ఖర్చు పెడుతున్నం
- హామీ ఇచ్చినట్టే ధరణి బంగాళాఖాతంలో వేశాం
- నిరుద్యోగులకోసం జాబ్ క్యాలెండర్ విడుదల చేశాం
- పిప్రిలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

ఆదిలాబాద్, ఆగస్ట్ 7 (ప్రభాత ఉదయం): ప్రజా సమస్యల పరిష్కారం కోసమే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నామని చెప్పారు. ఆదిలాబాద్ జిల్లా పిప్పిరిలో రూ.20.50 కోట్లతో పలు అభివృద్ధి పనులకు భట్టి విక్రమార్క భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. ఎన్నికలకు ముందు తాను ఆదిలాబాద్ జిల్లా పిప్రిలో ప్రారంభించిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర చరిత్రాత్మకమని భట్టి విక్రమార్క అన్నారు. ఈ క్రమంలో పిప్రిలో పలు అభివృద్ధి ..మిగతా 2లో

### నామినేటెడ్ పోస్టుల కోసం
# ఎదురుచూపులు

**స్థానిక ఎన్నికల వేళ పదవుల పందేరంపై ఆశ**

**సిఎం రేవంత్ విదేశీ పర్యటన నుంచి వచ్చాకనే స్పష్టత**

హైదరాబాద్, ఆగస్ట్ 7 (ప్రభాత ఉదయం): నామినేటెడ్ పోస్టుల కోసం కాంగ్రెస్‌లో మళ్లీ ఆశావహులు ఎదురు చూస్తున్నారు. స్థానిక ఎన్నికలు రాబోతున్న తరుణంలో పలువురు పదవు కోసం ఎదురు చూస్తున్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌లోకి కొత్తగా వచ్చి చేరే వారిని కీలక పదువులు అప్పగించవద్దని చాలా మంది సీనియర్లు డిమాండ్ చేస్తున్నారు. కాంగ్రెస్ అధికారంలో లేనప్పుడు చాలా మంది పార్టీ కోసం కష్టపడి పని చేశారని వారినే పరిగణలోకి తీసుకొవాలని చెప్పుకొచ్చారు. దీన్ని పరిశీలించిన కాంగ్రెస్ నాయకత్వం కొత్తగా పార్టీలో చేరే వారికి మంత్రిపదవులు ఇవ్వడం లేదని తేల్చి చెప్పినట్టు సమాచారం. ఇన్ని రోజులు వివిధ కారణాలతో మూడు విషయాలపై దాటవేత ధోరణితో వచ్చిన కాంగ్రెస్‌కు ఇప్పుడు నిర్ణయం తీసుకోవాల్సిన టైం వచ్చింది. మరికొన్ని రోజుల్లో లోకల్ బాడీ ..మిగతా 2లో



## బీజేపీలో బీఆర్ఎస్ విలీనం దుష్ప్రచారం



**ఇలాంటి వార్తల ప్రచారంపై కెటిఆర్ ఆగ్రహం**

**న్యాయపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరిక**

హైదరాబాద్, ఆగస్ట్ 7 (ప్రభాత ఉదయం): బీజేపీలో బీఆర్ఎస్ విలీనం లేదు.. అలా తప్పుడు వార్తలు ప్రసారం చేసిన వారిపై న్యాయపరమైన చర్యలు తీసుకుంటాం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. ఈ మేరకు కేటీఆర్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ పైన, విలీనం లాంటి ఎజెండా పూరిత దుష్ప్రచారం చేస్తున్న మీడియా సంస్థలు, వ్యక్తులు వెంటనే ప్రజలకి వివరణ ఇవ్వాలి. లేదంటే వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అని కేటీఆర్ హెచ్చరించారు. 24 సంవత్సరాలుగా ఇలాంటి అనేక కుట్రలు, కుతంత్రాలు, కుట్రదారులను ఎదుర్కొన్న ..మిగతా 2లో




### అసమగ్రంగా
## జీఓ 33 విడుదల

**లోకల్ తెలంగాణ విద్యార్థులకు తీరని నష్టం**

**అడ్డదిడ్డంగా సర్కార్ నిర్ణయాలతో ఆందోళన**

**మీడియా సమావేశంలో**

**బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు**

హైదరాబాద్, ఆగస్ట్ 7 (ప్రభాత ఉదయం): కాంగ్రెస్ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్ల మన తెలంగాణ బిడ్డ.. మనకు నాన్ లోకల్ అవుతున్నాడని రేవంత్ రెడ్డి సర్కార్‌పై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. మెడికల్ అడ్మిషన్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన జీవో 33 సమగ్రంగా లేదని పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. మన తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం గుడ్డెద్దు చెనులో పడ్డట్టు ఉంది. రాష్ట్ర భవిష్యత్‌ను, విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని సమగ్ర ఆలోచన లేకుండా అడ్డదిడ్డంగా వ్యవహరిస్తుంది. నిన్న మెడికల్ ఎంబీబీఎస్ అడ్మిషన్ల ప్రక్రియకు నోటిఫికేషన్ వచ్చింది. మన తెలంగాణ విద్యార్థులకు, భవిష్యత్ తరాలకు తీరని నష్టం చేసే విధంగా ఆ నోటిఫికేషన్‌లో ..మిగతా 2లో

# అసమగ్రంగా జీఓ 33 విడుదల

**మొదటి పేజీ తరువాయి...**

నిబంధనలు ఉన్నాయి. అంటే మన పిల్లలే మనకు స్థానికేతరులుగా మారే ప్రమాదం ఉంది. కనీసం అధ్యయనం లేకుండా ఎంబీబీఎస్, బీడీఎస్ అడ్మిషన్లలో ప్రభుత్వం అమలు చేస్తున్న కొత్త నిబంధనలు విద్యార్థుల ప్రయోజనాలు దెబ్బతీసే విధంగా ఉన్నాయని హరీశ్‌రావు పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమం నీళ్లు, నిధులు, నియామకాలు అనే అంశాల మీద జరిగింది. నియామకాలకు సంబంధించి కేసీఆర్ ప్రభుత్వం మన ఆకాంక్షలను నిజం చేసింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యోగ నియామకాల్లో 60 శాతం లోకల్, 40 శాతం నాన్ లోకల్ రిజర్వేషన్లు ఉండే. 70 శాతం లోకల్, 30 శాతం నాన్‌లోకల్‌గా కూడా నింపేవారు. కానీ కేసీఆర్ శ్రద్ధ పెట్టి ఉద్యోగ నియామకాల విషయంలో రాష్ట్రపతి ఉత్తర్వుల సవరణ చేసి 95 శాతం లోకల్‌కు, 5 శాతం ఓపెన్ కోటాగా నిర్ణయించారు. జీవో నంబర్ 124.. 2018లో విడుదల చేశాం. దీని వల్ల రాష్ట్రంలో ఉద్యోగ నియామకాల్లో 95 శాతం ఉద్యోగాలు స్థానికులకు దక్కేలా రిజర్వేషన్లు సాధించాం. గతంలో 40 శాతం మంది పక్క రాష్ట్రం నుంచి వచ్చి ఓపెన్ కోటాలో ఉద్యోగాలు పొందేవారు. కానీ కేసీఆర్ రాష్ట్రపతి, ప్రధానిని కలిసి 95 శాతం ఉద్యోగాలు తెలంగాణ బిడ్డలకు దక్కేలా సవరణలు చేశారు అని హరీశ్‌రావు గుర్తు చేశారు. విద్యాలయాల్లో ప్రవేశాల విషయంలో కూడా మనం సవరణలు చేసుకోవాల్సి ఉండే. కానీ స్టేట్ రీఆర్గనైజేషన్ యాక్ట్‌లో పదేండ్ల పాటు పాత పద్ధతి యథావిధిగా కొనసాగుతుందని చెప్పారు. అంటే 15 శాతం ఓపెన్ కోటా ఉందో.. ఆంధ్రాలో తెలంగాణ విద్యార్థులు, తెలంగాణలో ఆంధ్రా విద్యార్థులు 15 శాతం ఓపెన్ కోటాలో వెళ్లొచ్చని రాష్ట్ర విభజన చట్టంలో చెప్పారు. కాబట్టి మార్చలేకపోయాం అని హరీశ్‌రావు గుర్తు చేశారు. డాక్టర్ కావాలని చాలా మంది పిల్లలు, వారి తల్లిదండ్రులు కలలు కంటుంటారు. ఆ విధంగా చదివిస్తారు. అలాంటి పిల్లల భవిష్యత్‌తో ఈ రాష్ట్ర ప్రభుత్వం చెలగాటం ఆడుతోంది. 2014కు ముందు తెలంగాణలో మొత్తం 2850 ఎంబీబీఎస్ సీట్లు ఉంటే..




కేసీఆర్ వచ్చాక ఎంబీబీఎస్ సీట్ల సంఖ్యను 9వేలకు పెంచారు. ఈ ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిది. పెంచిన సీట్లు తెలంగాణ బిడ్డలకు దక్కేలా చాలా జాగ్రత్తలు తీసుకున్నాం. తెలంగాణలో 2014లో 20 మెడికల్ కాలేజీల్లో 2850 సీట్లు ఉండే. ఈ సీట్లలో 280 సీట్లు ఓపెన్ కోటాలో ఉండే. కానీ మేం బాగా ఆలోచించి తెలంగాణ వచ్చిన తర్వాత 20గా ఉన్న మెడికల్ కాలేజీల సంఖ్యను 30 మెడికల్ కాలేజీలకు తీసుకెళ్లాం. తెలంగాణ వచ్చిన నాటికి ఉన్న కాలేజీల్లో 15 శాతం ఓపెన్ కోటా పెడుతాం. మేం పెట్టిన కాలేజీల్లో మాత్రం ఓపెన్ కోటా ఇవ్వలేదు.. 100 శాతం మా పిల్లలకు సీట్లు ఇస్తామని చెప్పి జీవో తీసుకువచ్చాం.. దాంతో 520 సీట్లు తెలంగాణ పిల్లలకు అదనంగా దొరికాయి. గుడ్డిగా అదే జీవో ఫాలో అయితే కొత్త కాలేజీల్లో కూడా ఇతర రాష్ట్రాల వారు వచ్చేవారు. రాష్ట్రం ఏర్పడే నాటికి ఉన్న విద్యాలయాల్లో 15 శాతం కోటా ఉంటది.. కానీ తర్వాత ఏర్పడ్డ కాలేజీల్లో మా పిల్లలకు దక్కాలని జీవో సవరణ చేశాం అని హరీశ్‌రావు తెలిపారు. ప్రయివేటు మెడికల్ కాలేజీల్లో బీ కేటగిరి సీట్లు ఉంటాయి. బీ కేటగిరిలో గతంలో దేశంలోని ఎక్కడి వారైనా చదివే అవకాశం ఉండేది. మేం పర్మిషన్ ఇచ్చిన కాలేజీల్లో ఇతరులు చదవడానికి వీల్లేకుండా బీ కేటగిరి సీట్లలో తెలంగాణ పిల్లలకు అడ్మిషన్లు ఇవ్వాలని జీవో సవరించి వెసులుబాటు కల్పించాం. 24 మెడికల్ కాలేజీల్లో బీ కేటగిరి సీట్లలో లోకల్ రిజర్వేషన్లు తేవడంతో 1071 సీట్లు దక్కాయి. తెలంగాణ ఏర్పడ్డ తర్వాత పెట్టిన కాలేజీల్లో 520 ఎంబీబీఎస్ సీట్లు, బీ కేటగిరిలో లోకల్ రిజర్వేషన్లతో 1071 సీట్లు దక్కాయి. తెలంగాణ పిల్లలు డాక్టర్లు కావాలి.. మన పిల్లలకు మేలు జరగాలనే తనపనతో ఈ పని చేశాం. కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఎంబీబీఎస్ అడ్మిషన్లలో అనాలోచితంగా తెలంగాణ పిల్లలకు నష్టం జరిగేలా జీవో తీసుకొచ్చారు అని హరీశ్‌రావు పేర్కొన్నారు. 2024 జూన్ 2వ తేదీ నాటికి రాష్ట్రం ఏర్పడి పదేండ్లు పూర్తి కావడంతో.. తెలంగాణ రాష్ట్రం స్థానికతను నిర్ధారించుకునేందుకు సొంత రూల్స్ ఫ్రేమ్ చేసుకునేందుకు అవకాశం దక్కింది. మన పిల్లలకు విద్యా ప్రవేశాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఒక సమగ్రమైన ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది. స్థానికతను నిర్ధారించేందుకు నియమ నిబంధనలు తయారు చేయాలి. కానీ అలాంటిదేమీ చేయకుండా.. రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ అడ్మిషన్స్ కోసం జీవో నంబర్ 33 ఇచ్చింది. చివరి విద్యాసంవత్సరం నుంచి నాలుగేండ్లు ఎక్కడ చదివితే అక్కడ లోకల్ అని చెప్పారు. అంటే 9 నుంచి 12వ తరగతి వరకు ఎక్కడ చదివితే అది లోకల్ అని పేర్కొన్నారు. ఇది ఆల్రెడీ 1979 జీవోలో ఉంది. 2017 జీవోలో కూడా అదే ఉంది. తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన జీవో 33 అసమగ్రంగా ఉంది. ఈ జీవో కారణంగా మన తెలంగాణ బిడ్డలు.. స్థానికేతరులుగా మారే ప్రమాదం ఉందని హరీశ్‌రావు పేర్కొన్నారు.



## పాదయాత్రలో ప్రజల గుండె చప్పుడు విన్నా

**మొదటి పేజీ తరువాయి...**

కార్యక్రమాలకు డిప్యూటీ సీఎం భట్టి శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇక్కడి ప్రజల ఆశీర్వాదంతోనే తాను 32 రోజుల పాటు పాదయాత్ర చేశానని, ప్రజల గుండె చప్పుడు విన్నానని అన్నారు. రాష్ట్ర ప్రజల సమస్యలు తెలుసుకునేందుక గతంలో రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేశాను. గత ఏడాది మార్చి 16న పిప్పిరి నుంచే పీపుల్స్ మార్చ్ ప్రారంభించాను. ఈ ఏడాది మార్చి 16న ఇక్కడే సభ పెట్టాలనుకున్నాం.. కానీ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చింది. ఇవాళ జరిగే సభకు చాలా ప్రత్యేకత ఉంది. ఇక్కడి ప్రజల ఆశీర్వాదం వల్లే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. నియోజకవర్గంలో 3,500 ఇళ్లకు తగ్గకుండా ఏడాదిలో 4.50లక్షల ఇళ్లు నిర్మిస్తున్నాం. ఆరోగ్యశ్రీ కింద ఇచ్చే మొత్తాన్ని రూ.5లక్షల నుంచి రూ.10లక్షలకు పెంచాం అని భట్టి విక్రమార్క అన్నారు. మీ ఆశీర్వాదంతోనే డిప్యూటీ సీఎంను అయ్యానని భట్టి చెప్పారు. పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీలన్నీ గుర్తున్నాయని, వాటిని ఒక్కొక్కటిగా కచ్చితంగా అమలు చేస్తామని చెప్పారు. అప్పుడు చెప్పినట్టుగానే ధరణిని బంగాళాఖాతంలో వేశామని తెలిపారు. ధరణిపై కేబినెట్ సబ్ కమిటీ వేశామని, దానిని సమూలంగా ప్రక్షాళన చేస్తామని వివరించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వెనుకబడిన ప్రాంతం కాదని అన్నారు. ఈ జిల్లాను తాను గుండెల్లో పెట్టి చూసుకుంటానని చెప్పారు. ఆర్థిక ఇబ్బందులున్నా ప్రతి రూపాయిని జాగ్రత్తగా ఖర్చు పెడుతున్నామని,ఆరు గ్యారెంటీల్లో అతి ముఖ్యమైన రుణమాఫీని అమలు చేశామని అన్నారు. నిరుద్యోగులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామని చెప్పారు. టీజీపీఎస్సీని ప్రక్షాళన చేశామని, 8 నెలల్లో 30 వేల కొలువులు భర్తీ చేశామని, అసెంబ్లీ సాక్షిగా జాబ్ క్యాలెండర్ ను కూడా విడుదల చేశామని వివరించారు. ఆడ బిడ్డలకిచ్చిన మాటకోసం మహిళా తల్లులకు మొదటి రోజునే ఫ్రీ బస్ స్కీం ను ప్రారంభించామని చెప్పారు. త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తామని భట్టి చెప్పారు. ఇందు కోసం ఒక్కో ఇంటికి రూ. 5 లక్షలు ఇవ్వనున్నట్టు ఆయన వివరించారు. తుమ్మిడి హెట్టి ప్రాజెక్టు ను నిర్మించి తీరుతామని అన్నారు రూ. 45 కోట్లు వెచ్చించి పిప్రి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంను ప్రారంభిస్తామని వివరించారు. కార్యక్రమంలో స్థానిక నేతలు పలువురు పాల్గొన్నారు.




## కొత్త సిటీ లక్ష్యంగా సిఎం రేవంత్ ప్రచారం

**మొదటి పేజీ తరువాయి...**

నిర్మించ బోతున్నట్లు వారికి వివరిస్తున్నారు. అమెరికా పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి ముచ్చెర్లలో ఏర్పాటు చేయబోయే ఫోర్త్ సిటీని ప్రచారం చేస్తున్నారు. ఇప్పుడున్న మూడు సిటీల్లో భారీగా కాలుష్యం, ట్రాఫిక్ ఇబ్బందులు ఉన్నందున చాలా కంపెనీలు రావడానికి ఇబ్బంది ఎదురవుతోంది. అందుకే నాల్గో సిటీని తెరపైకి తీసుకొచ్చిన రేవంత్ రెడ్డి పారిశ్రామికవేత్తలకు పరిచయం చేస్తున్నారు. అక్కడ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హబ్‌తోపాటు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నట్టు పేర్కొంటున్నారు. మెడికల్, టూరిజం, స్పోర్ట్స్,సాఫ్ట్‌వేర్, ఫార్మా విభాగాలు అక్కడ ఎస్టాబ్లిష్ చేస్తామని వారికి హామీ ఇస్తున్నారు. న్యూయార్క్ లోని కాన్సులేట్ జనరల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో పారిశ్రామికవేత్తలతో రేవంత్ రెడ్డి సమావేశ మయ్యారు. ఫార్మా, బయోటెక్, ఐటీ, టెక్నాలజీ, షిప్పింగ్, ఈవీ రంగాలకు చెందిన కంపెనీ ప్రతినిధులు ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు, వారికి కావాల్సిన ఎమినిటీస్ గురించి చర్చించారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు వచ్చే వారికి ఎలాంటి సమస్య రాకుండా చూస్తామని, కంపెనీ విస్తరణ ప్రక్రియను కూడా సులభతరం చేస్తామని హామీ ఇచ్చారు. ఒక్క హైదరాబాద్ కాకుండా తెలంగాణలోని చాలా జిల్లాలు పారిశ్రామిక ఎదుగుదలకు అవకాశాలు ఉన్నాయని వాటిని క్లస్టర్లుగా విభజించి ప్రగతిపథంలోకి తీసుకొస్తా మన్నారు రేవంత్. అందుకే పారిశ్రామికవేత్తలంతా తెలంగాణ వస్తే కలిసికట్టుగా పని చేసి అన్నిరంగాల్లో తెలంగాణను నెంబర్ వన్‌లో నిలుపుదామని పిలుపునిచ్చారు. అనంతరం పలు కంపెనీలు తెలంగాణలో పెట్టుబడి పెట్టేందుకు ఆసక్తి చూపిస్తున్నట్టు ఒప్పందలపై సంతకాలు చేశాయి. అలాంటి వాటిలో బయో ఫ్యూయల్స్ తయారీ సంస్థ స్వచ్ఛ్ బయో ఒకటి. తెలంగాణ సెకండ్ జనరేషన్ సెల్యులోసిక్ బయో ఫ్యూయల్ ప్లాంట్‌ను ఏర్పాటుకు ఓకే చెప్పింది. తొలి దశలో వెయ్యి కోట్ల పెట్టుబడిలో ఎ÷-లాంట్ నిర్మించనున్నారు. ఈ ప్లాంట్ నిర్మాణంతో 500 మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉద్యోగాలు లభించ నున్నాయి. తెలంగాణలో ఆర్సీసియం కంపెనీ తొలిసారిగా విస్తరించేందుకు ఓకే చెప్పింది. ఈ కంపెనీ రాకతో 500 మందికి ఉద్యోగ అవకాశాలు దొరబోతున్నాయి. హెచ్‌సీఏ హెల్త్‌కేర్ అనే సంస్థ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ సంస్థ ఇప్పటికే 2024 మార్చిలో ఇంక్యుబేషన్ ఫెసిలిటీని స్టార్ట్ చేసింది. ట్రైజిన్ టెక్నాలజీస్ కంపెనీ హైదరాబాద్‌లో తమ ఏఐకు సంబంధించిన ఇన్నోవేషన్ అండ్ డెలివరీ సెంటర్‌ను ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. వచ్చే మూడేళ్లలో వెయ్యి మందికిపైగా ఉద్యోగులను నియమించుకోనుంది. ఆరు నెలల్లోనే కంపెనీ వర్క్స్ ప్రారంభం కానున్నాయి.

## బీజేపీలో బీఆర్ఎస్ విలీనం దుష్ప్రచారం


**మొదటి పేజీ తరువాయి...**

పార్టీ మాది. ఇవన్నీ దాటుకొని 24 ఏండ్ల పాటు నిబద్ధతతో, పట్టుదలతో అవిశ్రాంతంగా పోరాడి తెలంగాణ సాధించిన పార్టీ బీఆర్ఎస్. సాధించుకున్న తెలంగాణ సగర్వంగా నిలబెట్టుకొని, అభివృద్ధిలో అగ్రపథాన నిలిపాము అని కేటీఆర్ తెలిపారు. ఆత్మగౌరవం, అభివృద్ధిని పర్యాయపదాలుగా మార్చుకొని ఇతర రాష్ట్రాలకి ఆదర్శంగా ఉండేలా రాష్ట్రాన్ని తీర్చిదిద్దాము. కోట్లాది గొంతుకలు, హృదయాలు తెలంగాణ ఆత్మగౌరవం, తెలంగాణ గుర్తింపు కోసం పోరాడుతున్నాయి కాబట్టే ఇది సాధ్యమైంది. ఎప్పటిలానే బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజల కోసం నిలబడుతుంది.. పోరాడుతుంది. ఇప్పటికైనా అడ్డగోలు అసత్యాలను, దుష్ప్రచారాలను మానుకోవాలి. పడతాం, లేస్తం, తెలంగాణ కోసమే పోరాడుతాం? కానీ తలవంచం.. ఎన్నటికైనా ఎప్పటికైనా అని కేటీఆర్ తేల్చిచెప్పారు.

## ట్రంప్ హత్యకు భారీ కుట్ర

**మొదటి పేజీ తరువాయి...**

హత్య తర్వాత అమెరికా ప్రభుత్వాధికారులపై ఇరాన్ టార్గెట్ చేసినట్లు తెలుస్తోందన్నారు. పాకిస్థాన్ జాతీయుడ్కైన అసిఫ్ రాజా.. కిరాయి హత్యలకు పాల్పడేందుకు సిద్ధమైనట్లు ఎఫ్‌బీఐ చీఫ్ క్రిస్టోఫర్ వ్రే తెలిపారు.అసిఫ్ రాజాకు ఇద్దరు భార్యలు ఉన్నారు. ఒకరు పాకిస్థాన్‌లో, మరొకరు ఇరాన్‌లో ఉన్నారు. రెండు దేశాల్లోనూ అతనికి పిల్లలు కూడా ఉన్నారు. అసిఫ్ వేసిన ప్రణాళికలు స్పై థ్రిల్లర్‌ను తలపిస్తున్నట్లు కోర్టు తన తీర్పులో పేర్కొన్నది. డాక్యుమెంట్లను దొంగలించడం, యూఎస్బీ డ్రైవర్లను చోరీ చేయడం, నిరసనలు చేపట్టడం, ప్రభుత్వ అధికారులను చంపడం లాంటి ఎ÷%-%లాన్ వేశారు. అన్ని ప్రణాళికలకు కోడ్‌లు ఉన్నట్లు కోర్టు తెలిపింది. ఇటీవల పెన్సిల్వేనియాలో ట్రంప్‌పై జరిగిన హత్యాయత్నానికి అసిఫ్‌తో లింకు లేదు. కానీ ఆ తరహా అటాక్‌లక ఎ÷%-%లాన్ వేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. అండర్‌కవర్ ఎఫ్‌బీఐ ఏజెంట్ల ద్వారా హత్యలకు ఎ÷%-%లాన్ వేసినట్లు న్యూయార్క్ ఎఫ్‌బీఐ ఫీల్డ్ ఆఫీస్ అసిస్టెంట్ డైరెక్టర్ క్రిస్టీ కర్టిస్ తెలిపారు.



## వినేశ్ ఫొగట్‌పై అనర్హత

**మొదటి పేజీ తరువాయి...**

పతకం సాధిస్తుందన్న ఆశల వేళ ఈ వార్త కోట్లాది మంది భారతీయుల హృదయాలను ముక్కలు చేసింది. ఈ క్రమంలోనే అనర్హతపై ప్రధాని మోదీ స్పందిస్తూ వినేశ్‌ను ఓదార్చారు. వినేశ్.. నువ్వు ఛాంపియన్లకే ఛాంపియన్! నీ ప్రతిభ దేశానికి గర్వకారణం. భారతీయులందరికీ నువ్వు స్ఫూర్తిదాయకం. ఈ రోజు నీకు తగిలిన ఎదురుదెబ్బ ఎంతో బాధించింది. దీన్ని వ్యక్తం చేయడానికి నా దగ్గర మాటల్లేవు. కానీ,ఈ బాధ నుంచి బయటపడి నువ్వు బలంగా తిరిగి రాగలవని నేను నమ్ముతున్నా. సవాళ్లను ఎదిరించడం నీ నైజం. నీకు మేమంతా అండగా ఉన్నాం అని మోదీ భరోసానిచ్చారు. తాజా పరిణామాల వేళ భారత ఒలింపిక్ సంఘం అధ్యక్షురాలు పీటీ ఉషతో ప్రధాని మోదీ ఫోన్‌లో మాట్లాడినట్లు తెలుస్తోంది. వినేశ్‌పై అనర్హతకు దారితీసిన పరిస్థితులపై ఆరా తీసిన ప్రధాని.. దీన్ని సవాల్ చేసేందుకు భారత్‌కు ఉన్న అవకాశాల గురించి అడిగి తెలుసుకున్నట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడిరచాయి. వినేశ్‌కు ఉపయోగపడుతుందనుకుంటే అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ వద్ద భారత్ నిరసనను బలంగా వ్యక్తపర్చాలని పీటీ ఉషకు సూచించినట్లు సమాచారం.

## తెలంగాణలో కొత్తగా ఇంజెక్టబుల్స్ యూనిట్

**మొదటి పేజీ తరువాయి...**

ఆవిష్కరణ కేంద్రంతో పాటు తయారీ యూనిట్, మౌలిక సదుపాయాల కల్పనకు జీనోమ్ వ్యాలీలో 5.5 ఎకరాలను కొనుగోలు చేసింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి మాట్లాడుతూ%శ% " జీనోమ్ వ్యాలీలో పెట్టుబడులకు వివింట్ ఫార్మా కంపెనీ ముందుకు రావటంపై సంతోషం వ్యక్తం చేశారు. లైఫ్ సైన్సెస్ రంగంలో కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని.. అవసరమైన రాయితీలు, మౌలిక సదుపాయాలు కల్పిస్తుందని చెప్పారు. తెలంగాణలో అన్ని పరిశ్రమలకు అనుకూల వాతావరణం ఉందని, జీనోమ్ వ్యాలీ ఔషధ కంపెనీలను తప్పకుండా ఆకర్షిస్తుందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అభిప్రాయపడ్డారు. తమ ప్రభుత్వం అనుసరిస్తున్న పారిశ్రామిక విధానాలతో కొత్త కంపెనీలు ఆసక్తి ప్రదర్శిస్తున్నాయని, వివింట్ ఫార్మా కొత్త తయారీ కేంద్రం ఏర్పాట్లు తెలంగాణలో లైఫ్ సైన్సెస్ రంగం వృద్ధికి దోహదపడుతుందన్నారు. ప్రధానంగా అంకాలజీ, క్రిటికల్ కేర్ విభాగాల్లో అత్యంత నాణ్యమైన ఇంజెక్టబుల్స్, ఔషధాలను ఈ కంపెనీ ఉత్పత్తి చేస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్న డిమాండ్ కు అనుగుణంగా ఫార్మాస్యూటికల్ ఉత్పత్తుల తయారీకి అధునాతన తయారీ సామర్థ్యాలతో పాటు దేశంలోని నిపుణులకు ఉపాధినిచ్చేలా ఈ కంపెనీ ప్రయత్నిస్తోంది.



## భద్రాచలంలో రెండ్రోజులుగా భారీ వర్షం

### నీట మునిగిన రామాలయ ప్రాంతం

### అధికారుల తీరుపై మండిపడ్డ మంత్రి తుమ్మల

భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 7 (ప్రభాత ఉదయం): ఇరిగేషన్ అధికారులపై మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. రామాలయం అన్నదాన సత్రం వద్ద వరద నీరు నిలవడంపై మండిపడ్డారు. మంత్రి ఆదేశాలను గోదావరి నది కరకట్ట స్లూయిజ్ లాక్‌లను ఎత్తి పట్టణంలోని వర్షపు నీటిని గోదావరిలోకి ఇరిగేషన్ అధికారులు విడుదల చేశారు. ఈ క్రమంలో ఉదయం నుంచి నీటిలో మునిగి వున్న రామాలయ ప్రాంతం వాసులకు ఉపశమనం కలిగన్లటైంది. కాగా.. గోదావరి నీటిమట్టం 33 అడుగులు ఉండటంతో లాక్‌లను అధికారులు ఎత్తివేశారు. మళ్లీ గోదావరి ప్రవాహం 36 అడుగులకు చేరితేనే లాకులను మూసివేయనున్నారు. కాగా.. భద్రాచలంలో ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కురుస్తోంది. ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యంతో రామాలయం పరిసర ప్రాంతాల్లో వరద నీరు పోటెత్తింది. పట్టణంలోని వర్షపు నీరు డ్రైయినేజ్ నీరు మోటార్లతో ఎత్తిపోయక పోవడంతో వరద నీరు నిలిచిపోయింది. దేవస్థానం ఆలయం అన్నదాన సత్రంలోకి చేరిన వరద నీరు చేరింది. దీంతో అన్నదానం సత్రాన్ని మూసివేశారు. భక్తులకు పాకెట్‌ల ద్వారా అన్నదానానికి ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు. గోదావరి నది కరకట్ట స్లూయిజ్‌ల నుండి వర్షపు నీటిని పంప్ చెయ్యకపోవడంతోరామాలయ ప్రాంతం నీట మునిగింది. విషయం తెలిసిన మంత్రి తుమ్మల.. అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో గోదావరి నది కరకట్ట స్లూయిజ్ లాక్‌లను ఎత్తి పట్టణంలోని వర్షపు నీటిని గోదావరిలోకి విడుదల చేయడంతో రామాలయ ప్రాంతం వాసులకు ఉపశమనం కలిగింది. మరోవైపు.. భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానానికి అనుబంధంగా ఉన్న శ్రీ కుసుమ హరినాథ్ బాబా మందిరంలో ఈశాన్య మండపానికి బీటలు వారాయి. భారీ వర్షాల కారణంగా ఈశాన్యం మండపం కూలడానికి సిద్ధంగా ఉంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మండప అడుగుభాగం పూర్తిగా దెబ్బతిన్నది. కింద భాగం పెచ్చులు ఊడి కింద పడటంతో తృటిలో భారీ ప్రమాదం తప్పింది. విషయం తెలిసిన వెంటనే జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అక్కడకు చేరుకుని సంఘటన స్థలాన్ని పరిశీలించారు. మండపాన్ని పూర్తిగా తీసివేసి పరిస్థితి చక్కదిద్దాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.

## నామినేటెడ్ పోస్టుల కోసం ఎదురుచూపులు

**మొదటి పేజీ తరువాయి...**

ఎన్నికలు జరగనున్నాయి. అందులో కాంగ్రెస్ కార్యకర్తలు చురుగ్గా పనిచేయాలంటే వారిని ప్రోత్సహించాల్సి ఉందని అంటున్నారు నేతలు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి చాలా కీలక విషయాలపై నిర్ణయాన్ని వాయిదా వేస్తూ వచ్చారు. అందులో ఒకటి మంత్రి వర్గ విస్తరణ, రెండోది పీసీసీ చీఫ్ నియామకం, మూడోది నామినేటెడ్ పోస్టుల భర్తీ. ఈ మూడు విషయాల కోసం కాంగ్రెస్ నేతలు ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికలు ముగిసిన తర్వాత ఇదిగో విస్తరణ, అదిగో కొత్త పీసీసీ అంటూ రకరకాల లీకులు వచ్చాయి. కానీ అవేవీ నిజం కాదని తేలిపోయింది. అన్నింటికీ శ్రావణ మాసాన్ని ముహూర్తంగా చేసుకున్నారని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. ప్రస్తుతం అమెరికా టూర్‌లో ఉన్న రేవంత్ రెడ్డి స్వరాష్ట్రానికి వచ్చిన తర్వాత ఢిల్లీ వెళ్తారని తెలుస్తోంది. అధినాయకత్వంతో ఈ మూడు విషయాలపై తేల్చనుందని అంటున్నారు. ఇప్పటికే ఒక దఫా నామినేటెడ్ పదవులు భర్తీ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఇంకా కీలకమైన విభాగాలు ఉండనే ఉన్నాయి. వాటిలో కొన్నింటినీ రెండో దఫాలో ప్రకటిస్తారని అంటున్నారు. మంత్రివర్గ విస్తరణ, తెలంగాణ పీసీసీ చీఫ్ నియామకం, నామినేటెడ్ పోస్టుల భర్తీపై ఎప్పటి నుంచో కసరత్తు జరుగుతోంది. వివిధ దఫాలు ఢిల్లీ వెళ్లిన సీఎం రేవంత్, ఇతర సీనియర్ నేతలు అధినాయకత్వంతో ఈ మూడు అంశాలపై చర్చించారు. ఇంతలో బీఆర్ఎస్ నుంచి కీలకమైన నేతలు కాంగ్రెస్‌లో చేరడంతో వారికి ఛాన్స్ ఇస్తారేమో అని మరికొందరు కంగారు పడి అధినాయకత్వానికి విన్నపాలు చేశారు.ఇప్పుడు ఇటు పీసీసీ చీఫ్‌గా అటు సీఎంగా రెండు పదవులను నిర్వహిస్తున్న రేవంత్‌కు నేతల సమన్వయం ఇబ్బంది మారుతోందని చెబుతున్నారు. అందుకే పీసీసీ చీఫ్ నియామకం కూడా తప్పనిసరికానుంది. ఖాళీగా ఉన్న ఆరు పోర్ట్‌పోలియోలకు మాత్రం భారీగా పోటీ ఉందని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. దాదాపు 15 మంది వరకు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు గట్టిగా ప్రయత్నాలు చేస్తున్నారట. సామాజిక కోటాలు, స్థానికత అంశాలను తెరపైకి తీసుకొచ్చి మంత్రిగా అవ్వాలని తీవ్రంగా లాబీయింగ్ చేస్తున్నారని టాక్ నడుస్తోంది. కొందరు రేవంత్ రెడ్డితో ప్రయత్నాలు చేస్తుంటే మరికొంత మంది నేరుగా అధినాయకత్వంతోనే సంప్రదింపులు జరుపుతున్నారని




సమాచారం. తెలంగాణ పీసీసీ చీఫ్ పదవి మాత్రం బీసీ, లేదా ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గానికి ఇవ్వాలని ఓ అభిప్రాయానికి వచ్చినందున ఆ సామాజిక వర్గ నేతలే లాబీయింగ్ చేసుకుంటున్నారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి



శివానగర్ పెద్ద తాళ్ల కుంటలో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, కార్పొరేటర్ ఎం. సంగీత గౌరీశంకర్, తదితరులు



బుద్వేల్ లో మొక్కలు పంపిణీ చేస్తున్న అధికారులు



అత్తాపూర్ కార్పొరేటర్ ఎం సంగీత కు మొక్కను బహుకరిస్తున్న నీటి పారుదల శాఖ డీ ఈ జగదీష్



మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

### ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

బుద్వేల్, ఆగస్టు7(ప్రభాత ఉదయం) : పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ అన్నారు. పచ్చదనం - స్వచ్ఛదనం కార్యక్రమంలో భాగంగా బుధవారం అత్తాపూర్ డివిజన్ శివానగర్ ను ఆనుకొని ఉన్న పెద్ద తాళ్లకుంట లో కార్పొరేటర్ ఎం. సంగీత గౌరీశంకర్, విద్యార్థులతో కలిసి ఆయన మొక్కలు నాటారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వాతావరణ మార్పులను అధిగమించడానికి, వర్షాలు సమృద్ధిగా కురవడానికి ప్రతి ఒక్కరు తప్పనిసరిగా మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ డీఈ జగదీష్, రాజేంద్రనగర్ మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ కె. రవికుమార్ , డిప్యూటీ ప్రాజెక్టు ఆఫీసర్ రాధా రాణి ,, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ డిప్యూటీ ఈ ఈ శ్రీనివాస్, ఎటమాలజీ వి భాగం ఏ ఈ ఉదయ్ లతోపాటు పలువు సిబ్బంది పాల్గొన్నారు.



పెండ్యాల సాయి మల్లిక్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్

## శ్రీ శ్రీనివాస సేవా సమితి అధ్యక్షుడు పెండ్యాల సాయి మల్లిక్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు, స్నేహితులు, బంధువులు

బుద్వేల్, ఆగస్టు7(ప్రభాత ఉదయం): బుద్వేల్ వాస్తవ్యులు, శ్రీ శ్రీనివాస సేవా సమితి వ్యవస్థాపకులు పెండ్యాల సాయి మల్లిక్ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. పెండ్యాల సాయి మల్లిక్ కు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే తోలుకంటి ప్రకాష్ గౌడ్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జీవితాంతం సుఖ సంతోషాలతో జీవించాలని భగవంతుని ప్రార్థిస్తున్నానని తెలిపారు. పెండ్యాల సాయి మల్లిక్ కు కుటుంబ సభ్యులతో పాటు బంధువులు, స్నేహితులు, సహచర ఉద్యోగులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



సాయి మల్లిక్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి మిఠాయిలు తినిపిస్తున్న జర్నలిస్టులు అప్పారెడ్డి గూడెం భీమయ్య, మద్దూరి బాలసుబ్రమణ్యం లు



వైద్యం కోసం ఎల్‌ఓసి అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

## పెద్ద తూప్రా తండ వాసులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

శంషాబాద్,ఆగస్టు 7( ప్రభాత ఉదయం) పెద్ద తూప్రా తండా గ్రామంలోని పలువురికి మంజూరి అయిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ బుధవారం అందజేశారు. మండల కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు గణేష్ నాయక ఆధ్వర్యంలో కేతావత్ లింబ్య నాయక్. ముడవత్ సక్రి లకు చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సభావాట్ అస్సలీ రాములు నాయక్. మాజీ ఉప సర్పంచ్ సాత్విక్ నాయక్. మండల నాయకులు వాకడావత్ మోహన్ నాయక్. టి రమేష్. ముడవత్ ఇరియా. నానవత్ లక్ష్మణ్ నాయక్ దితరులు పాల్గొన్నారు.





మ్యాన్ హెూల్ కు మరమ్మత్తు చేస్తున్న మేయర్ మద్దెల శ్రీలత ప్రేమ్ గౌడ్, కమీషనర్ శరత్ చంద్ర

## ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తాం: మేయర్ శ్రీలత ప్రేమ్ గౌడ్

### స్వచ్ఛదనం... పచ్చదనం కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలి

బండ్లగూడ, ఆగస్టు 7(నమస్తే ఉదయం) ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడానికి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నామని బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మద్దెల శ్రీలత ప్రేమ్ గౌడ్ అన్నారు. బుధవారం బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 17వ డివిజన్ లో ప్యాచ్ వర్కు, రోడ్లపై నీటి నిల్వ ఉండకుండా మరమ్మత్ పనులు చేపట్టారు. ఈ సందర్భంగా మేయర్ శ్రీలత మాట్లాడుతూ... ప్రజా సమస్యలపై నిరంతరం పర్యటనలు చేస్తూ వెంటనే పరిష్కరించడానికి కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర , డిఇ యాదయ్య , ఏ ఈ రాజ్ కుమార్ కాలనీ సభ్యులు పాల్గొన్నారు.



ఆలయ భూమిని కబ్జా కాకుండా కాపాడాలని తాహసిల్దార్ రాములు కు వినతిపత్రం అందజేస్తున్న ఆలయ కమిటీ

## వీరభద్ర స్వామి ఆలయ భూమిని కాపాడండి

### బిజెపి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్

రాజేంద్రనగర్, ఆగస్ట్ 7(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో అన్యాక్రాంతమవుతున్న ఆలయ భూములను కాపాడి ఆయా ఆలయాల చెందే విధంగా రెవెన్యూ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని బిజెపి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్ కోరారు. బుధవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఉప్పరపల్లి సర్వేనెంబర్ 36 ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతుందని వీరభద్ర స్వామి దేవాలయ కమిటీ అధ్యక్షుడు తలారి శ్రీకాంత్ ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్ బిజెపి నాయకత్వంలో రాజేంద్రనగర్ తహసీల్దార్ రాములు కు వినతి పత్రం అందజేశారు. ఉప్పర్ పల్లి ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 36 లో దశాబ్దాల కిందట వీరభద్రుడు ఆలయం నిర్మించారని క్షేత్రస్థాయిలో పరిశీలించి భూమి కబ్జా కొరికాకుండా ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు .ఈ దేవాలయానికి దాదాపు 38 ఎకరాల భూమి సర్వే నెం 36 లో ఉందని ఇప్పుడు ఈ దేవాలయం భూమి కబ్జా కు గురవుతుందని వినతిపత్రంలో ఫిర్యాదు చేశారు. ఆలయానికి చెందిన భూమిని కొంత మంది ప్రైవేటు బిల్డర్లు నోటరీలు తయారు చేసి అమ్ముకుంటున్నారని రెవెన్యూ అధికారులు వెంటనే కబ్జాక గురి కాకుండా రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. దేవాలయ, ప్రభుత్వ భూములను కబ్జాకు గుడి కాకుండా రక్షించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో సులేమాన్ నగర్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు యు విక్రమ్ చారి, ఆనంద్, ప్రకాష్ , సాయి కుమార్,ఆనంద్ సింగ్, విక్కి,రాము, రాజ్ కుమార్,విశాల్ కపూర్, తదితరులు పాల్గొన్నారు . ఈ విషయం పై తహసీల్దార్ రాములు స్పందించి రెవెన్యూ ఇన్స్పెక్టర్ వినయ్ లత ను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని తాసిల్దార్ రాములు సూచించడంతో పరిశీలించారు.



## రక్షణ రంగాల్లో విద్యార్థినిలు రాణించాలి

### ఎన్ సి సి 7వ తెలంగాణ గర్ల్స్ బెటాలియన్ కమాండింగ్ అధికారి లెఫ్టినెంట్ కల్నల్ నందురావు

మొయినాబాద్ ఆగస్టు 07 (ప్రభాత ఉదయం) విద్యా సంస్థల్లో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులను రక్షణ రంగాల్లో రాణించాలని అప్పుడే వారికి నైపుణ్యం పెరుగుతుందని ఎన్ సి సి 7వ తెలంగాణ గర్ల్స్ బెటాలియన్ కమాండింగ్ అధికారి లెఫ్టినెంట్ కల్నల్ నందురావు పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని ఎన్టీఆర్ విద్యా సంస్థల్లో ఇంటర్, డిగ్రీ చదువుతున్న విద్యార్థినిలు ఎన్ సి సి క్యాంప్ ఎంపికలో 68 మంది ఎంపికైయ్యారు. ఇంటర్ చదువుతున్న విద్యార్థులు రెండు సంవత్సరాలు, డిగ్రీ చదువుతున్న విద్యార్థులు మూడు సంవత్సరాలు ఎన్ సి సిశిక్షణ నైపుణ్యం ఇవ్వబడుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్ సి సి 7వ తెలంగాణ గర్ల్స్ బెటాలియన్ కమాండింగ్ అధికారి లెఫ్టినెంట్ కన్నల్ నందురావు పాల్గొని విద్యార్థుల పేరెడ్ను పరిశీలించారు. విద్యార్థుల ఎంపిక అనంతరం ఆయన మాట్లాడుతూ రక్షణ రంగాల్లో విద్యార్థులకు ఎంతో మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. రక్షణ, నైపుణ్యంతో పాటు మంచి విజ్ఞానాన్ని పెంపొందించుకుంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టిఆర్ విద్యా సంస్థల డీన్ డాక్టర్ రామారావు, ప్రిన్సిపల్ శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.





కేరళ వరద బాధితులకు విరాళాలు సేకరిస్తున్న సిపిఎం నాయకులు

## కేరళ వరద బాధితులను ఆదుకోవాలి

### సిఐటియు రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం చంద్ర మోహన్

రాజేంద్రనగర్, ఆగస్ట్ 7(ప్రభాత ఉదయం) కేరళ వరద బాధితులకు తమ వంతుగా సహాయ సహకారాలు అందించాలని సిఐటియు రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం చంద్ర మోహన్ ప్రజలను కోరారు. బుధవారం రాజేంద్రనగర్ మండల సిఐటియు ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు అధ్వర్యంలో జాజాల రుద్రకుమార్ అధ్యక్షతన కాటేదాన్ ప్రాంతంలో కేరళ రాష్ట్ర వాయునాడు బాదితులకు విరాళాలు సేకరించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం చంద్ర మోహన్ మాట్లాడుతూ ... కేరళలో విపత్కర పరిస్థితుల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ స్పందించి మానవ దృక్పథంతో ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వరద బీభత్సం సృష్టించిన గుట్టలు వర్షానికి కూలడం వల్ల అక్కడి ప్రజలు అ%శీ%దోళన తో ఉన్నారన్నారు. ఈ వరద బీభత్సంలో మారు 350 మంది పిల్లులు, వృద్ధులు, యువకులు మృత్యువాత పడ్డరన్నారు. ఇలాంటి ఘటనలు దేశంలో ఎక్కడ జరిగిన కార్మికులు చిరు వ్యాపారిస్తులు ఇలా ముందుకు వచ్చి ఆర్థిక సహకారాన్ని అందించి మానవ దృక్పథంతో సేవ చేసేందుకు ముందుకు రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు . బుధవారం దాతలు ఒక వెయ్యి 78 రూపాయల విరాళాలు అందజేశారని ఆయన పేర్కొన్నారు. దాతల నుండి సేకరించిన విరాళాలను సిఐటియు తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కేరళ రాష్ట్ర ప్రభుత్వానికి పంపించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి సిఐటియు జిల్లా నాయకులు జి కురుమయ్య, రాజేంద్రనగర్ మండలం మండలం సిఐటియు నాయకులు భాస్కర్, ఎన్ జంగయ్య, మోహన్, రాజు ,ఇమ్రాన్, అక్బర్, రమేష్ ,యూసఫ్, తదితరులు పాల్గొన్నారు.





## చైతన్య విలాస్ కాలనీ రామాలయంలో ఘనంగా విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవ కార్యక్రమం

### ఆధ్యాత్మిక శోభతో ఫరుడవిల్లుతున్న పూజలు
### వేద పండితుల మంత్రోక్షణల తో పూజలు
### విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు

రాజేంద్రనగర్, ఆగస్ట్ 7(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఉప్పరపల్లి చైతన్య విలాస్ కాలనీలో గల రామాలయంలో విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుగుతున్నాయి. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవ కార్యక్రమం వైభవోపేతంగా వేద పండితుల మంత్రోత్సనుల మధ్య కొనసాగుతున్నాయి. ఉత్సవమూర్తులను ఊరేగించి ఆలయంలో ప్రతిష్టాపన మహెూత్సవానికి వేద పండితులు పూజలు నిర్వహిస్తున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవ కార్యక్రమాన్ని తిలకిస్తూ స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు కావాల్సిన అన్ని ఏర్పాట్లను చేస్తోంది.

## యూట్యూబ్ విలేకరిపై కత్తులతో దాడి చేసిన రౌడీ షీటర్

### తీవ్రంగా గాయపడ్డ యూట్యూబ్ విలేఖరి మూబీన్



రాజేంద్రనగర్,ఆగస్టు 07(ప్రభాత ఉదయం) నగర శివారులో యూట్యూబ్ ఛానల్ నడుపుతున్న ఓ రిపోర్టర్ పై మంగళవారం అర్ధరాత్రి రౌడీ షీటర్ కత్తులతో దాడికి తెగబడ్డారు.మైలార్ దేవ్ పల్లికి చందిన యూట్యూబ్ ఛానల్ విలేఖరి మూబీన్,రౌడీ షీటర్ సోహెల్ అరాచకాలను తన యూట్యూబ్‌లో టెలిక్యాస్ట్ చేసాడు.దీంతో రౌడీ షీటర్ సోహెల్, మూబీన్‌పై కక్ష పెంచుకున్నాడు.మూబీన్‌ను అంతం చేస్తానని పలుమార్లు బెదిరించారు.ఈ క్రమంలో... సోహెల్, అతని గ్యాంగ్ మంగళవారం అర్ధరాత్రి మూబీన్‌పై మైలార్ దేవులపల్లి పోలీస్ స్టేషన్ వట్టపల్లిలో కత్తులతో దాడి చేసి అతన్ని తీవ్రంగా గాయపరిచారు.అతనిపై సోహెల్ గ్యాంగ్ దాడి చేసే క్రమంలో స్థానికులు వారిని అడ్డుకోగా,వారిపై కూడా సోహెల్ గ్యాంగ్ దాడి చేశారు.ఇప్పుడు నా చేతి నుండి తప్పించుకున్నావు,ఎప్పటికైనా నిన్ను హత్య చేస్తానంటూ సోహెల్ గ్యాంగ్ మూబీన్ కు వార్నింగ్ ఇచ్చి అక్కడి నుంచి పారిపోయారు.జరిగిన ఘటన గురించి స్థానికులు అతని కుటుంబీకులకు సమాచారం అందించారు.దీంతో అక్కడికి చేరుకున్న కుటుంబసభ్యులు అర్ధరాత్రి ముబీన్‌ను ఉస్మానియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి విచారిస్తున్నారు. కాగా యూట్యూబ్ విలేకరిపై జరిగిన దాడికి జర్నలిస్ట్ సంఘాలు సంఘీభావం తెలిపాయి.





పద్మశాలి కులగురువు భక్త మార్కండేయ చిత్రపటానికి పూజలు చేస్తున్న పద్మశాలి

## దేశంలో చేనేత రంగం రెండో స్థానం

### జిల్లా పద్మశాలి సంఘం మాజీ కార్యదర్శి ఏర్వ సత్యనారాయణ

రాజేంద్రనగర్, ఆగస్ట్ 7(నమస్తే ఉదయం) భారతదేశంలో వ్యవసాయం తర్వాత రెండో స్థానం మా చేనేతలదే అని రంగారెడ్డి జిల్లా పద్మశాలి సంఘం మాజీ కార్యదర్శి ఏర్వ సత్యనారాయణ అన్నారు. బుధవారం జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకొని రాజేంద్రనగర్ సర్కిల్ మైలర్ దేవ్ పల్లి డివిజన్ భావన ఋషి నగర్ శ్రీ మార్కండేయ పద్మశాలి ట్రస్ట్ భవనంలో జాతీయ చేనేత దినోత్సవం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. రంగారెడ్డి జిల్లా పద్మశాలి సంఘం మాజీ కార్యదర్శి ఏర్వ సత్యనారాయణ భక్త మార్కండేయ చిత్రపటానికి పూజలు నిర్వహించారు. అనంతరం చేనేత జెండా, జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఏర్వ సత్యనారాయణ మాట్లాడుతూ భారతదేశంలో చేనేత వృత్తి చాలా వైవిధ్యమైదని, అలాంటి వారసత్వ సంపదను కాపాడుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ప్రతీ ఒక్కరూ కనీసం ఒక్కటైనా చేనేత డ్రస్ కొనుగోలు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో దొంత రాజు, కొంపల్లి జగదీష్, సామల యాదయ్య, కొంకట్టి ఆంజనేయులు, చిరంజీవి, వెంకటేష్ అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# సాంస్కృతిక వారసత్వ సంపదను ప్రోత్సహించాలి: కలెక్టర్ సంతోష్





గద్వాల ,ఆగస్టు7(ప్రభాత ఉదయం)యువత చేనేత వస్త్రాలను ధరించి, సాంస్కృతిక వారసత్వ సంపదను, చేనేత రంగాన్ని ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన జాతీయ చేనేత దినోత్సవ కార్యక్రమంలో భాగంగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌక్ నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, జిల్లా అధికారులు, చేనేత కార్మికులు, కళాకారుల బృందంతో కలిసి ర్యాలీ నిర్వహించారు. చేనేత వస్త్రాలు దరిస్తామని, అందరూ దరించేటట్లు కృషి చేస్తామని, వారసత్వ కళా రంగాన్ని కాపాడుతమని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం డిగ్రీ, జూనియర్ కళాశాల విద్యార్థిని,విద్యార్థులు ఫ్యాషన్ షో ద్వారా చేనేత వస్త్రాలు ధరించి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పవర్ లూమ్ కంటే చేతి పనితో చేసే హ్యాండ్లూమ్ ఎంతో గొప్పదని, గద్వాల చేనేత చీరలంటే ఎంతో ఖ్యాతి ఉందని అన్నారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించడం యొక్క ముఖ్య ఉద్దేశం చేనేత కార్మికుల యొక్క నైపుణ్యాన్ని ప్రజలకు చాటి చెబుతూ ప్రతి ఒక్కరు చేనేత చీరలను ధరించేటట్లు ప్రోత్సహించాలని అన్నారు. గద్వాల చీరల యొక్క గొప్పతనాన్ని కలెక్టర్ వివరించారు. చేనేత వృత్తిని అందులోని నైపుణ్యాన్ని యువత తెలుసుకొని నేర్చుకోవాలన్నారు. జిల్లాలో ఫ్యాషన్ షో నిర్వహించడం వల్ల అనేక ప్రాంతాలలో గద్వాల్ చేనేత వస్త్రాల ఉనికి చాటి చెప్పినట్లు అవుతుందని అన్నారు. చేనేత వస్త్రాలు ప్రజలందరూ ధరించలని , అందరికి అవగహన కల్పిస్తే చేనేత రంగాన్ని కాపాడిన వారమౌతమని అన్నారు. మనం మాట్లాడటంతో పాటు చేతల్లో కూడా చూపించాల్సిన అవసరం ఉందని తెలిపారు. గద్వాల్ చేనేత వస్త్రాలను అమెజాన్, ఫ్లిప్ కార్డ్, మిత్రా లంటే ఆన్‌లైన్ షాపింగ్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా మార్కెటింగ్ చెసి అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తామని అన్నారు. చక్కని అభినయంతో ,సాంప్రదాయంగా చేనేత వస్త్రాలు ధరించి ఫ్యాషన్ షో నిర్వహించిన విద్యార్థులను కలెక్టర్ అభినందించారు. గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ... ప్రపంచంలోనే గద్వాల చీర అంటే ఒక ప్రత్యేకత ఉందని అన్నారు. గద్వాల చేనేత చీరలు భౌగోళిక గుర్తింపు పొందిందన్నారు. ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి చేనేత పార్క్ ఏర్పాటు చేయటకు తమ వంతు కృషి చేస్తామన్నారు. నేడు తెలంగాణ ప్రభుత్వం నేతన్నలకు అనేక సంక్షేమ పథకాలు అమలు అయ్యే విధంగా సహకరిస్తామన్నారు. గద్వాల చీరల ఖ్యాతిని ఇంకా పెంచాలని ఫ్యాషన్ షో తదితర ఆకర్షణీయమైన కార్యక్రమాలు చేయడం వల్ల గద్వాల చీరలకు మరింత ఖ్యాతి పెరుగుతుందని అన్నారు. ఫ్యాషన్ షో లో పాల్గొన్న విద్యార్థులను అభినందనలు తెలిపారు. అనంతరం చేనేత వృత్తిలో నైపుణ్యం పొందిన చేనేత కార్మికులను, ఫ్యాషన్ షోలో పాల్గొన్న విద్యార్థినిలను, వివిధ పాఠశాలలు కళాశాలల్లో వ్యాసరచన, ఉపన్యాస పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు,ర్యాంకర్లకు ఈ సందర్భంగా మేమెంటో, సర్టిఫికెట్లతో ఘనంగా సన్మానించారు. చేనేత కార్మికులకు పావల వడ్డీ రుణాల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు, సహాయ సంచాలకులు మరియు చేనేత జౌళి శాఖ అధికారి గోవిందయ్య, గద్వాల చేనేత సహకార సంఘం అధ్యక్షుడు రామలింగేశ్వర కామ్లే, కౌన్సిలర్లు, జిల్లా అధికారులు, చేనేత కార్మికులు, సంబంధిత అధికారులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణి

గద్వాల,ఆగస్టు7(ప్రభాత ఉదయం) ప్రముఖ నటుడు జూనియర్ ఎన్ టీ ఆర్ నటించిన దేవర మూవీ విజయవంతం కావాలని కోరుకుంటూ ఎన్టీఆర్ సేవ సమితి జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం గద్వాల మండలం ఈడుగోనిపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలు, ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణి చేశారు. పాఠశాలల చదువుతున్న సుమారు 150 విద్యార్థులకు నోట్ బుక్స్ పలకలు ప్యాడ్స్ పంపిణీ చేయ్యడం జరిగిందని ఎన్టీఆర్ సేవ సమితి అధ్యక్షులు చిరు ముదిరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సినీ హీరోలకు బ్యానర్లు కట్టి వృధా ఖర్చులు చేయకుండా సేవా కార్యక్రమాల ద్వారా పేదలకు అండంగా ఉండేందుకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్టీఆర్ సేవా సమితి వారు 9999 మంది విద్యార్థులకు స్టేషనరీ పంపిణిలో భాగంగా 5000 మందికి ఇదివరకే పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుభాన్,నితిన్ పరుష, ఎజాస్, పాఠశాల ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.



## చేనేత కార్మికులను సన్మానించిన మహిళా మోర్చా నాయకులు

గద్వాల,ఆగస్టు7(ప్రభాత ఉదయం) జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చా పిలుపు మేరకు మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు టపాల కృష్ణవేణి రామాంజనేయులు ఆధ్వర్యంలో గద్వాల పట్టణం రాఘవేంద్ర కాలనీ లో చేనేత కార్మికులను ఘనంగా సన్మానించారు. అలాగే చేనేత వస్త్రాలను ప్రోత్సాహించడానికి చేనేత వస్త్రాలు కొనుగోలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళమోర్చ ఉపాధ్యాక్షురాలు బండల పద్మావతి, కౌన్సిలర్ జయశ్రీ, బిజెపి మహిళా మోర్చా నాయకులు, పాల్గొన్నారు.




## ప్రభుత్వ కళాశాలల్లో జాతీయ చేనేత దినోత్సవం

గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 7(ప్రభాత ఉదయం)గద్వాల పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవాన్ని ప్రిన్సిపాల్ వీరన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ వీరన్న మాట్లాడుతూ... చేనేత వస్త్రధారణ భారతీయ సంస్కృతి, సంప్రదాయమని తెలిపారు. అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు అందరూ చేనేత వస్త్రాలను ధరించి ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. చేనేత వస్త్రాలను కొనుగోలు మహిళా సాధికారతకు ప్రోత్సాహకంగా ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరు చేనేత వస్త్రాలు ధరించి చేనేత కార్మికులను ప్రోత్సహించాలని తెలిపారు.తెలంగాణలో చేనేతకు ఘనమైన చరిత్ర ఉందని, చేనేత రంగంపై ఆధార పడి వేల కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయని పేర్కొన్నారు. చేనేత కార్మికులు పోటీతత్వం అలవర్చుకోవాలని అన్నారు. కొత్త నైపుణ్యాన్ని అలవర్చుకుని వస్త్రాలు తయారు చేయాలన్నారు. అగ్గి పెట్టెలో పట్టే చీరను నేయడం చేనేత కార్మికుల గొప్పతనమని పేర్కొన్నారు. ప్రజలు నూలు వస్త్రాలు ధరించడం వలన ఆరోగ్యం, ఆనందం, చల్లదనం లభిస్తుందన్నారు.అనంతరం ఈ సందర్భంగా చేనేత దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లో చెలరేగిన మంటలు

గద్వాల,ఆగస్టు7(ప్రభాత ఉదయం) విద్యుత్ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంతో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లో మంటలు చెలరేగిన ఘటన మల్దకల్ మండల పరిధిలోని ఉలిగేపల్లి గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉలిగేపల్లి గ్రామంలో ఇండ్ల మద్య ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా ఉందని, దాన్ని తొలగించాలని చాలా కాలంగా చెబుతున్నా అధికారులు, సిబ్బంది పట్టించుకోలేదని వాపోయారు. బుధవారం రాత్రి కురుస్తున్న వర్షాలకు ట్రాన్స్‌ఫార్మర్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. అధికారులు స్పందించి రోడ్ల పక్కన, జనవాసాల్లో, ఇండ్ల మద్యన్న ఉన్న ట్రాన్స్ ఫార్మర్లు తొలగించి దూరంగా కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసి కంచె నిర్మాణం చేయాలని కోరుతున్నారు.





## లబ్ధిదారులకు ఇళ్లను పంపిణీ చేసే వరకు పోరాడుతాం

గద్వాల,ఆగస్టు7(ప్రభాత ఉదయం)జిల్లా కేంద్రంలోని లక్కీ డీప్ ద్వారా ఎంపికైన పేదలకు డబల్ బెడ్ రూమ్ ఇళ్లను పంపిణీ చేసేంత వరకు పోరాడుతామని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ.వెంకట స్వామి అన్నారు బుధవారం జిల్లా కేంద్రంలోని పాత కలెక్టర్ కార్యాలయం నుండి లబ్ధిదారులతో కలిసి ర్యాలీ నిర్వహించి కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ కు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో సుమారుగా 10 ఎకరాల ప్రభుత్వ విలువైన భూమి సుమారుగా రూ.68 కోట్లకు పైగా ప్రజాధనం వెచ్చించి డబల్ బెడ్ రూమ్ ఇళ్లకు నిర్మించారని లక్కీ డి ద్వారా ఎంపిక చేసి సంవత్సరం పూర్తి ఐనప్పటికీ ఇప్పటివరకు లబ్ధిదారులకు ఎందుకు అందజేయడం లేదని ప్రశ్నించారు. 1,300 కుటుంబాలు 5,200 మంది ప్రజల జీవితాలని రోడ్డుపై వేయడం సరికాదన్నారు. ఇప్పటికే గోనుపాడు దగ్గర నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇల్లు శిథిలావస్థకు చేరాయని సంగాల చెరువు దగ్గర ఉన్న ఇళ్లను కూడా అటువంటి స్థితికి తీసుకురావాలని అనుకుంటున్నారా అని ప్రశ్నించారు. పేదలు ఇళ్ల పంపిణీ కోసం ఎదురుచూస్తున్నారని కొంతమంది లబ్ధిదారులు మరణించారని వారి ఆక్రందనలు చూసైనా ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధుల మనసులు కరగాలని కోరారు. వెంటనే డబల్ బెడ్ రూమ్ ఇళ్లను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు యాచిస్తేనే డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామనే భూస్వామ్య మనస్తత్వం కలిగిన ప్రజాప్రతినిధుల వల్ల సమస్యలు పరిష్కారం కావని లబ్ధిదారులు ప్రజా పోరాటాలు ఉద్యమాల ద్వారానే రెండు పడక గదుల ఇళ్లను సాధించుకోగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహా నాయకులు వెంకటరాజా ఎల్లప్ప, రాజేష్, నరేందర్, పట్టణంలోని వివిధ వార్డుల నుండి లబ్ధిదారులు పాల్గొన్నారు.



## సంగంబండ ప్రాజెక్టు గేట్లేత్తగా ప్రమాదవశాత్తు షటర్ వైరు తెగిన వైనం

### ఇంజనీయర్‌పై గరంగరం: ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మక్తల్ ,ఆగస్టు7(ప్రభాత ఉదయం) నియోజకవర్గంలోని సంగంబండ ప్రాజెక్టు ముడు గేట్లను బుధవారం సాయంత్రం రెండు ఫీట్ల మేర పైకేత్తి రేండువేల క్యూసెక్కుల నీటిని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి విడుదల చేశారు. అంతకు ముందు ప్రాజెక్టులో ఉన్న ఓ షటర్ను పైకి ఎత్తుతుండగా అనుసంధానంగా ఉన్న ఇనుప వైరు ప్రమాద వశాత్తుగా తేగి ఎనిమిది ఫీట్ల పోడవు ఉన్న షటర్ పేద్ద శబ్దంతో అరలోకి బిగుసుకుంది. దీనితో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సంబంధి ప్రాజెక్టు ఇంజనీర్ పై గరమయ్యారు.ఇలాంటి టేక్నికల్ విషయాలను వేసవి కాలంలో తనిఖీ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లక్ష్మారెడ్డి, ఇరిగేషన్ అధికారులు, హమీద్..కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గణేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు హేమ సుందర్, కృష్ణా రెడ్డి, కేశవర్ధన్ రెడ్డి,రైతులు, తదితరులు పాల్గోన్నారు.



# తుమ్మిళ్ళ సాధించిన ఘనత మద్దిలేటిదే

### తెలంగాణ అమరుల కుటుంబాల వేదిక రాష్ట్ర అధ్యక్షుడుకావలి మణ్యం

గద్వాల ,ఆగస్టు7(ప్రభాత ఉదయం)తుమ్మిళ్ళ ఎత్తిపోతల పథకం తెలంగాణ ప్రజాఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు అమరుడు పులిమామిడి మద్దిలేటి మదిలోనుండి పుట్టిందే అని తెలంగాణ అమరుల కుటుంబాల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తంగభద్ర నది నుంచి ఆర్డీఎస్ ద్వారా నీటి లభ్యతను దృష్టిలో పెట్టుకుని తుమ్మిళ్ళ దగ్గర లిఫ్టు నిర్మిస్తే సుంకేసుల బ్యాక్ వాటర్ ను ఎత్తిపోస్తే ఆర్డీయస్ చివరి ఆయకట్టుకు కూడా నీరందుతుందని ఆలోచించిన దార్శనికుడు మద్దిలేటి అని పేర్కొన్నారు. తుమ్మిళ్ల సాధ్యాసాధ్యాలను అంచనా వేయడానికి అనేకమంది నీటి నిపుణులను పిలిపించి, రైతులను సమీకరించి అనేక అవగాహన సదస్సులను, వచనసమావేశాలను నిర్వహించాడన్నారు. దివంగత విద్యాసాగర్ రావు సార్ కూడా రాజోళిలో కుర్వ కిష్టన్న ఇంట్లో రెండు రోజులు ఉండి ఈ ప్రాంతం పై అధ్యయనం చేశారన్నారు. తెలంగాణ రిటైర్ ఇంజనీర్లు శ్యాంప్రసాద్ రెడ్డి, పెంటారెడ్డి లను ఈ ప్రాంతానికి రప్పించి రైతులకు అవగాహన కలిపించారన్నారు. మద్దిలేటి అధ్వర్యంలో ప్రభుత్వానికి అనేక అర్జీలు పెట్టుకుంటే చివరికి తుమ్మిళ్ళ రూపుదిద్దుకుందన్నారు. మద్దిలేటి ఓట్ల ప్రయోజనం కోసం పనిచేసిన నాయకుడు కాదని, ఆయన నిజమైన ప్రజానాయకుడు. నిత్యం పేదలపక్షాన పోరాడిన యోధుడని పేర్కొన్నారు. ఇప్పుడు రాజకీయ నాయకులొచ్చి తుమ్మిళ్ళ తెచ్చింది నేనంటే నేననని ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. ఓట్లప్పుడు తప్ప ఎన్నడూ జనానికి కనిపించని ఈ కుహనా నాయకులు ప్రజలకు మేలుచేసే పనులు చేస్తారంటే వినడానికే కంపరంగా ఉందని మండిపడ్డారు. అమరుడు మద్దిలేటన్న చనిపోయే వరకు ప్రజలకోసం పోరాడిన గొప్ప మహనీయుడని కొనియాడారు. ఎన్ని నిర్భందాలు ఎదురైనా తను నమ్మిన బాటను వదలలేదని, అరెస్టులకు,లాఠీలకు ఎదురొడ్డి ప్రజలకోసం నిలబడ్డిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. తెలంగాణ ఉద్యమంలో మద్దిలేటన్న కీలకపాత్ర పోషించాడరన్నారు. ఓట్లు తప్ప ఎన్నడూ ప్రజల గురించి ఆలిచించనివారు మద్దిలేటన్న సాధించిన ఘనతను తమ ఘనతగా చెప్పుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు మద్దిలేటి తెలంగాణ గడ్డపై చెరగని సంతకం, అనేక ప్రజాసమస్యలపై తన కార్యాచరణను కొనసాగించాడన్నారు. మద్దిలేటన్న ప్రతి సమస్యను తడిమాడాడని, ముఖ్యంగా 98జివో అమలుచేసి ,శ్రీశైలం నిర్వాసితులకు ఉద్యోగాలు ఇవ్వాలని ప్రతి నీటిమునక గ్రామాన్ని కదిలించాడన్నారు. మద్దిలేటన్న పోరాట ఫలితంగానే అప్పటి సిఎం కిరణ్ కుమార్ రెడ్డి శ్రీశైలం నిర్వాసితులకు ఉద్యోగాలు పత్రాలు అందజేశారు. పేదప్రజలు మద్దిలేటన్నను ఎన్నటికీ మరువరు, మద్దిలేటన్న అజరామరుడు. ఎగురుతున్న ఎర్రజండా ఎరుపులో తొలిపొద్దై మద్దిలేటన్న ప్రకాశిస్తూనే ఉంటాడు, మనలాంటివారికి స్ఫూర్తినిస్తూనే ఉంటాడని కొనియాడారు.



Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. “RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.